ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
కరీంనగర్ సిరిసిల్ల పెద్దపల్లి జగిత్యాల నిర్మల్
ఆదిలాబాద్ మంచిర్యాల నిజామాబాద్ కామారెడ్డి

ఆదివారం | 22 ఫిబ్రవరి, 2026 | పేజీలు :06


## ఎఐటియుసి ఫిట్ సెక్రెటరీ నియమాలు



**ప్రజాపక్షం/రామగిరి :** అర్జీ 3 ఏరియ లో శనివారం బ్రాంచ్ సేకరటరి ఎంఆర్సి రెడ్డి ఆధ్వర్యంలో ఓసిపి1,సిహెచ్ మైన్ ల నూతన పిట్ సెక్రెటరీ నిమకాలు చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జూపాక రామచందర్ సెంట్రల్ సెక్రటరీ, ఓసిపి 1 వర్క్ షాప్ ఫిట్ సెక్రటరీ ఎన్.రమేష్ హాజరైనారు. పిట్ సెక్రటరీ గంధం. శ్రీనివాస్, అసిస్టెంట్ ఫిట్ సెక్రటరి ఆర్. శ్రీనివాస్ అడ్వైజర్లు మనిరాజు సత్యనారాయణ ,ఆర్గనైజింగ్ సెక్రటరీలుగా జీ .రాములు మురళి ,సిద్ద లింగయ్య ,కృష్ణ ,రిలే ఏ సెక్రటరీగా పీ. సుధాకర్ రిలే బి సెక్రెటరీగా కే.రమేష్ ,రిలే సి సెక్రెటరీ గా కృష్ణ ఎన్నుకున్నారు.ఈ ఎన్నికకు సహకరించిన సిహెచ్ పి కార్మిక సోదరులకు ధన్యవాదాలు తెలిపారు.

# సమన్వయంతో బ్రహ్మోత్సవాలు విజయవంతం

### సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి



**ప్రజాపక్షం/ధర్మపురి :** ఈనెల 27 నుండి 13 రోజులపాటు జరుగనున్న ధర్మపురి శ్రీ లక్ష్మీ నృసింహస్వామి బ్రహ్మోత్సవాలను అధికారులు కలిసికట్టుగా సమన్వయంతో పని చేసి విజయవంతం చేయాలని రాష్ట్ర ఎస్సీ ఎస్టీ వికలాంగులు,వయోవృద్ధుల సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మ ణ్ కుమార్ అన్నారు.స్థానిక ఓల్డ్ టీటీడీ కళ్యాణమంటపంలో జగిత్యాల జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్ అధ్యక్షతన శనివారం వివిధ శాఖల అధికారులు,ప్రజాప్రతినిధులు, స్వచ్ఛంద సేవా సంస్థల భాద్యులతో బ్రహ్మోత్సవాల సన్నాహక సమన్వయ సమావేశంలో మంత్రి అడ్లూరి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ధర్మపురి స్వామివారి జాతరకై తరలివచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని ఆదేశించారు. ముఖ్యంగా పట్టణం,గోదావరి నది తీరంలో పారిశుద్ధ్యం పై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు.వేసవి ప్రారంభవుతున్నందున తాగునీటి విషయంలో ఇబ్బందులు కలగకుండా చూడాలన్నారు.స్వామివారి కళ్యాణమహోత్సవ వేదిక ఆవరణలో నున్న కరెంట్ పోల్స్ తొలగించాలని విద్యుత్తు అధికారులను ఆదేశించారు.ప్రభుత్వం కల్పించిన ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం నేపథ్యంలో మహిళలు పెద్ద సంఖ్యలో జాతరకు హాజరవుతారని ఆర్టీసీ అధికారులు ప్రయాణికుల రద్దీకి అనుగుణంగా ఉదయం, రాత్రి అనే తేడా లేకుండా బస్సులు నడపాలన్నారు. ప్రత్యేక సిబ్బందిని ఏర్పాటు చేసి జాతర జరుగు రోజుల్లో పట్టణంలో విస్తృత పారిశుద్ధ్య పనులు నిర్వహించాలన్నారు.అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరా ఉండేలా చూసుకోవాలని ట్రాన్స్కో అధికారులను ఆదేశించారు. గత సంవత్సర జాతర అనుభవాలను దృష్టిలో ఉంచుకుని మరింత మెరుగైన సేవలు భక్తులకు అందించాలన్నారు.ప్రతిష్టాత్మకమైన ధర్మపురి బ్రహ్మోత్సవాలపై ఏమాత్రం నిర్లక్ష్యంగా వ్యవహరించరాదని జిల్లా అధికారులంతా 13 రోజులపాటు ధర్మపురిలోనే అందుబాటులో ఉండాలని ఆదేశించారు. వచ్చే సంవత్సరం జరిగే గోదావరి నది పుష్కరాలకు ప్రభుత్వం కసరత్తు ప్రారంభించిందని మంత్రి చెప్పారు.బాసర నుండి మొదలు భద్రాచలం వరకు ఉన్న గోదావరి నది తీర పుణ్య క్షేత్రాలలో పుష్కరాలను అంగరంగ వైభవంగా నిర్వహించేందుకుముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం వేల కోట్ల నిధులు కేటాయించనుందని,పుష్కరాలకు ధర్మపురి కేంద్రంగా ఉండనుందని మంత్రి పేర్కొన్నారు.మొన్న జరిగిన మేడారం సమ్మక్క సారలమ్మ జాతరకు రూ.200 కోట్లు కేటాయించి ప్రభుత్వం వైభవంగా నిర్వహించిందని మంత్రి తెలిపారు. కలెక్టర్ సత్యప్రసాద్ మాట్లాడుతూ వచ్చే ఏడాది జరిగే గోదావరి పుష్కరాలకు ఈ జాతర సెమీఫైనల్ గా భావించాలన్నారు. బ్రహ్మోత్సవాలలో అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా 350 మంది పోలీస్ సిబ్బంది, 70 సీసీ కెమెరాలతో గట్టి పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేస్తామన్నారు. మున్సిపల్ చైర్ పర్సన్ నాగలక్ష్మి మాట్లాడుతూ.. జాతరకై వచ్చే బాలింతలకు ఫీడింగ్ రూంలను ఏర్పాటు చేయాలని,ఎన్సీసీ, ఎన్ ఎస్ఎస్ వాలంటీర్ల సేవలు ఉపయోగించుకోవాలన్నారు. ఆలయ కమిటీ అధ్యక్షుడు జక్కు రవీందర్ మాట్లాడుతూ బ్రహ్మోత్సవాలకు తరలివచ్చే ప్రతీ భక్తుడి ఆకలితీర్చేందుకు మహా అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఈ సమావేశంలో దేవాదాయ శాఖ ఏసీ నాయిని సుప్రియ, ఆలయ ఈఓ సంకటాల శ్రీనివాస్, ఆర్డీఓ మధుసూదన్,మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుముల లావణ్య, మున్సిపల్ వైస్ చైర్మన్ ఐ.రామయ్య,తహసీల్దార్ ఏ.శ్రీనివాస్, ఆలయ కమిటీ సభ్యులు,మున్సిపల్ కౌన్సిల్ సభ్యులు, వివిధ శాఖల అధికారులు, రైస్ మిల్లర్లు,స్వచ్ఛంద సేవా సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఎఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడిగా మరోసారి మణికంఠ రెడ్డి ఎన్నిక



**ప్రజాపక్షం/కరీంనగర్:** అఖిల భారత విద్యార్థి సమాఖ్య, ఏఐఎస్ఎఫ్ తెలంగాణ రాష్ట్ర 4వ మహాసభలు నిజామాబాద్ జిల్లా కేంద్రంలో ఫిబ్రవరి 18 నుండి 20 వరకు జరిగాయి. ఈ మహాసభల్లో రాష్ట్ర నూతన కౌన్సిల్ సభ్యుల ఎన్నిక జరిగింది. రాష్ట్ర అధ్యక్షుడిగా రెండవ సారి (మరోసారి) కరీంనగర్ నగరానికి చెందిన కసిరెడ్డి మణికంఠ రెడ్డి ఎన్నికయ్యారు. 2011 లో ఏఐఎస్ఎఫ్ లో చేరిన మణికంఠ రెడ్డి కరీంనగర్ జిల్లా కార్యవర్గ సభ్యుడిగా,నగర కార్యదర్శిగా, జిల్లా ఉపాధ్యక్షుడిగా, ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శిగా పని చేసి 2022లో కొత్తగూడెంలో జరిగిన ఏఐఎస్ఎఫ్ 3 రాష్ట్ర మహాసభలో రాష్ట్ర అధ్యక్షుడిగా ఎన్నికై, తిరిగి నిజామాబాద్ లో జరిగిన నాలుగో రాష్ట్ర మహాసభలో రెండవసారి రాష్ట్ర అధ్యక్షుడిగా మణికంఠ రెడ్డి ఎన్నికయ్యారు. విద్యారంగంలో ఉన్న సమస్యలపై,విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలపై నిరంతరం పోరాటాలు నిర్వహించడంలో మణికంఠ రెడ్డి ముందుంటున్నారని జాతీయ, రాష్ట్ర నాయకత్వం గుర్తించి తిరిగి రాష్ట్ర అధ్యక్ష బాధ్యతలు అప్పగించడం పట్ల రాష్ట్ర వ్యాప్తంగా పలువురు ఏఐఎస్ఎస్ నాయకులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా మణికంఠ రెడ్డి మాట్లాడుతూ, రానున్న రోజుల్లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న విద్యార్థి వ్యతిరేక విధానాలపై అవిశ్రాంతంగా అలుపెరుగని పోరాటాలు నిర్వహిస్తూ, విద్యార్థుల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేస్తానని,మరింత బాధ్యతతో ఉద్యమాలు నిర్వహిస్తానని మణికంఠ రెడ్డి తెలిపారు.

## అన్నిసబ్జెక్టులు చదివాలి..రాయాలి..

### అల్మాస్పూర్ కేజీవీబి ఆకస్మిక తనిఖీ చేసిన ఇంచార్జీకలెక్టర్ గరిమాఅగ్రవాల్

**ప్రజాపక్షం/ఎల్లారెడ్డిపేట:** పదోతరగతి విద్యార్థులు అన్నిసబ్జెక్టులు చదవాలి.రాయాలని రాజన్నసిరిసిల్లా జిల్లా కలెక్టర్ గరిమా అగ్రవాల్ విద్యార్థులకు సూచించారు.ఎల్లారెడ్డిపేట మండలంలోని అల్మాస్పూర్ గ్రామం కస్తుర్బాగాంధీ విద్యాలయంలో శనివారం ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు.ఇంచార్జి కలెక్టర్ గరిమఅగ్రవాల్ మాట్లాడారు.ప్రతివిద్యార్థి జీవితంలో పదవతరగతి కీలకమన్నారు.విద్యార్థుల ప్రణాళిక రూపొందించుకుని ప్రతి సబ్జెక్టుకు గత ప్రశ్నపత్రాలు సాధన చేయాలని సూచించారు.ఆ సమాధానాలు మరోసారి సమీక్ష చేసుకోవాలని పేర్కొన్నారు.పదోతరగతి మార్కులే ఉన్నతవిద్యాభ్యాసంలో కీలకంగా మారుతాయని చెప్పారు.ఇప్పటి అంశాలే రానున్న తరగతుల్లో మరింత విస్తృతంగా ఉంటాయన్నారు.మంచిగా చదివి ఉన్నతస్థానంలో స్థిరపడాలని ఆకాంక్షించారు.కేరీర్లో స్థిరపడిన తర్వాతే మిగితా విశయాలు ఆలోచించాలని సూచనలు చేశారు.



**నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తిచేయాలి..**

విద్యాలయంపై అదనపు తరగతిగదుల నిర్మాణాలపై టీజిఇడబ్ల్యూఐడిసీఏ ల నుండి ఆరాతీశారు.నిర్మాణపనులను త్వరితగతిన పూర్తిచేయాలని ఇంచార్జి కలెక్టర్ గరిమాఅగ్రవాల్ అన్నారు.

## రాజ్యాధికారం కోసం మున్నూరు కాపులు ఏకం కావాలి



**ప్రజాపక్షం/ఆర్మూర్ :** రాష్ట్రంలో రాజ్యాధికారమే లక్ష్యంగా రానున్న ఎన్నికల్లో మున్నూరుకాపు సామాజిక వర్గం ఏకం కావలని మున్సిపల్ నూతన కౌన్సిలర్లు అభిప్రాయపడ్డారు. శనివారం ఆర్మూర్ మున్సిపల్ పరిధిలోని మున్నూరుకాపు పటేల్ సంఘం (ఎంకెపిఎస్) ఆధ్వర్యంలో నూతనంగా కౌన్సిలర్లుగా గెలుపొందిన ఏడుగురు మున్నూరు కాపు మున్సిపల్ కౌన్సిలర్లను ఘనంగా సన్మానించి మాట్లాడారు. పార్టీలకతీతంగా రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాల్లో ఎమ్మెల్యే స్థానానికి మున్నూరుకాపు నేతలు పోటీలు చేయాలని, పార్టీలకతీతంగా వారిని మున్నూరుకాపు కుల సంఘాలు మద్దతు తెలిపి గెలిపించుకోవాల్సిన అవశ్యకత ఎంతైనా ఉందన్నారు. 3వ వార్డు కౌన్సిలర్ యామాద్రి కవితా భాస్కర్, 35వ వార్డు కౌన్సిలర్ సడాక్ వినోద్, 34వ వార్డు కౌన్సిలర్ నర్మే నవీన్, 12వ వార్డు కౌన్సిలర్ తాటి నీలిమా హన్మాండ్లు, 13వ వార్డు కౌన్సిలర్ కొడిగెల మల్లయ్య, 33వ వార్డు కౌన్సిలర్ బొగడమీది రాణి సుమన్, 9వ వార్డు కౌన్సిలర్ పోచంపాడ్ శ్రీనివాస్‌లను ఘనంగా సన్మానించారు.

## బ్రహ్మోత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే

**ప్రజాపక్షం/రాయికల్ :** మండలంలోని భూపతిపూర్ గ్రామ నక్కలగుట్ట శ్రీ లక్ష్మి నర సింహ స్వామి బ్రహ్మోత్సవాలు ఈనెల 20వ తేదీ శుక్రవారం నుండి ప్రారంభమయ్యాయి. శనివారం జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ బ్రహ్మోత్సవాల్లో పాల్గొని స్వామివా రికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు మరియు పాలకవర్గం ఎమ్మెల్యేను శాలువాతో సత్కరించి మెమొంటో అందజే శారు.వేములవాడ అర్చకులు వేముగంటి గిరి ధరాచార్యులు ఆలయ అర్చకులు కాకుస్తం వెంకటకృష్ణ, వెంకటరమణ,ఉపసర్పంచ్ సంజీ వచారి, నాయకులు మహేందర్ గౌడ్, చంద్రశే ఖర్, ముత్యం రెడ్డి, శేఖర్ రెడ్డి, లక్ష్మీ నారా యణ, హరీష్, పృథ్వీ, రాము, గ్రామ పాలక వర్గం మరియు భక్తులు పాల్గొన్నారు.

## మెట్‌పల్లి పట్టణంలో పలు అభివృద్ధి పనులను పరిశీలిన

**ప్రజాపక్షం /మెట్‌పల్లి :** ఫిబ్రవరి 21 మెట్పల్లి పట్టణంలోని 11, 12వ వార్డుల్లో డ్రైనేజీ, సీసీ రోడ్ల పనులను రాష్ట్ర కాంగ్రెస్ నాయకుడు జువ్వాడి కృష్ణారావు శనివారం పరిశీలిం చారు. ఆయనతో పాటు మున్సిపల్ చైర్మన్ మైలారం లింబాద్రి,మున్సిపల్ కమిషనర్ టి. మోహన్ పాల్గొన్నారు.రాష్ట్ర ప్రభుత్వం విడు దల చేసిన నిధులతో హైవే డ్రైనేజీకి రూ.2.90 కోట్లు, ఇతర డ్రైనేజీ పనులకు రూ.60 లక్షలు మంజూరయ్యాయని తెలిపారు.త్వరలోనే పనులు ప్రారంభిస్తామని హామీ ఇచ్చారు. చైర్మ న్ మైలారం లింబాద్రి మాట్లాడుతూ పట్టణం లోని అన్ని వార్డుల సమస్యలను దశలవారీగా పరిష్కరిస్తామని తెలిపారు. పలువురు ప్రజాప్ర తినిధులు పాల్గొన్నారు .అనంతరం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జువ్వాడి కృష్ణారావు నూతనంగా ఎన్నికైన చైర్మన్, వైస్ చైర్మన్,కౌన్సిలర్లను సన్మానించారు.

## అత్యవసర సమయంలో రక్తదానం చేసిన యువకుడు

**ప్రజాపక్షం/మెట్‌పల్లి :** ఫిబ్రవరి 21 మెట్పల్లి పట్టణంలోని శ్రీ అన్నమయ్య మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్లో చికిత్స పొందుతున్న లక్ష్మి అనే మహిళకు అత్యవసరంగా ఓ పాజిటివ్ రక్తం అవసరమైంది. పేషెంట్ కుటుంబ సభ్యులు రక్తదాతల అనుసంధాన కర్త ఉదయ్ కుమా ర్‌ను సంప్రదించారు.సమాచారం అందుకున్న మెట్పల్లికి చెందిన మైత్రి టైలర్ నిర్వాహకుడు, శాశ్వత రక్తదాత సంకూరి సాగర్ వెంటనే స్పందించి, కేవలం ఐదు నిమిషాల్లో బ్లడ్ బ్యాంక్‌కు చేరుకుని రక్తదానం చేశారు.అత్యవ సర సమయంలో స్పందించి రక్తదానం చేసిన సంకూరి సాగర్‌ను బ్లడ్ బ్యాంక్ సిబ్బంది, ఉదయ్ కుమార్, పేషెంట్ బంధువులు మరియు స్నేహితులు అభినందించారు.

## వాల్గొండా దీక్ష పీఠంలో హనుమాన్ దీక్ష మాలధారణ

**ప్రజాపక్షం /మల్లాపూర్ :** గోదావరి నది తీరాన ప్రసిద్ధ పుణ్యక్షేత్రంగా వెలుగొందిన శ్రీ హనుమాన్ దీక్ష పీఠంలో శనివారం హను మాన్ దీక్షపరులు మండల దీక్ష స్వీకరిం చారు. ఈ మెరకు గురుస్వామి శశికాంత్ శర్మ స్వామివారికి ప్రత్యేక పూజలు అభిషేక అర్చ నలు హోమం జరిపించారు. అనంతరం వంద మందికి పైగా స్వాములు హనుమాన్ దీక్ష స్వీకరించగా గురుస్వామి స్వాములకు మాలా ధారణ చేశారు. మాలాధారణ అనంతరం ఉప దేశం నిర్వహించి బిక్షా కార్యక్రమాన్ని జరిపిం చారు.ఈ కార్యక్రమంలో హనుమాన్ దీక్ష స్వాములు తదితరులున్నారు.

# పూర్తయినవార్డు మెంబర్ల మొదటి విడత శిక్షణ

**ప్రజాపక్షం/రాయికల్ :** అల్లిపూర్ రైతు వేదికలో గత ఐదు రోజులుగా జరుగుతున్న గ్రామ పంచాయతీ వార్డు సభ్యుల శిక్షణా కార్యక్రమం శనివారం ముగిసింది. ఇట్టి శిక్షణ శిబిరానికి ముఖ్య అథితిగా ఎపిఓ సుష్మా హాజర య్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ శిక్షణలో నేర్చుకున్న విషయాలను వార్డు సభ్యులు తమ పరిధిలోని గ్రామ అభివృద్ధికి ఉపయోగించాలని సూచించారు. అనం తరం శిక్షణ పూర్తి చేసుకున్న సభ్యులకు ప్రశంసా పత్రా లను పంపిణీ చేశారు.అనంతరం ట్రైనర్ ఎలిగేటి నరేష్ మాట్లాడుతూ గ్రామ పాలనలో వార్డు సభ్యులు అత్యంత కీలకమని,వారు తమ విధులు మరియు బాధ్యతలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని పేర్కొన్నారు. గత ఐదు రోజు లుగా వార్డు సభ్యులకు గ్రామ పంచాయతీ నిధుల విని యోగం, గ్రామ అభివృద్ధి ప్రణాళికతయారీ, కేంద్రరాష్ట్ర ప్రభుత్వ పథకాలు, వార్డు సభల నిర్వహణ మరియు పారి



శుద్ధ్యం వంటి అంశాలపై సమగ్ర శిక్షణ ఇచ్చినట్లు తెలి పారు.వార్డు మెంబర్ అత్తినేనీ వనిత మాట్లాడుతూ గ్రామ సమస్యల పైన మాకున్న అనుభవానికి ఈ శిక్షణ తోడు కావడం వలన మా వార్డు సమస్యల పరిష్కారం చేసుకో గలం అనే నమ్మకం కలిగిందని అన్నారు .అధికారులతో, ప్రజా ప్రతినిధులు తో సమన్వయం చేసుకుంటూ గ్రామ అభివృద్ధి లో భాగస్వామ్య చేసుకొని గ్రామ అభివృద్ధి కి తోడ్పటు అందిస్తామని తెలిపారు.

# మున్సిపల్ చైర్ పర్సన్‌కు అభినందనలు

**ప్రజాపక్షం/గొల్లపల్లి :** ఇటీవల జరిగిన పురపాలక సంఘం ఎన్నికల్లో ధర్మపురి నూతన మున్సిపల్ చైర్ పర్సన్ గా ఎన్నికైన వేముల నాగలక్ష్మి రాజేష్ లను గొల్లపల్లి వ్యవ సాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బీమా సంతోష్,కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ మండల అధ్యక్షులు కాసా గంగాధర్ ,ఇస్రాజ్ పల్లి మాజీ ఉపసర్పంచ్ కొండ వెంకటేష్ గౌడ్ ,యూత్ కాంగ్రెస్ నాయకులు నల్ల విక్రం రెడ్డి ,కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు నేరెళ్ల మహేష్ శనివారం వారి నివా సంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.ప్రభుత్వ చొరవతో ఇంకా మరిన్ని నిధులు ధర్మపురి నియోజకవర్గానికి కేటాయించేలా చూడా



లని చైర్ పర్సన్ ను కోరారు.

# ఆర్థిక ఇబ్బందులతో ఉరి వేసుకుని ఆత్మహత్య

**ప్రజా పక్షం/ఇబ్రహీంపట్నం :** ఆర్థిక ఇబ్బందులతో ఓ వ్యక్తి ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండల కేంద్రంలో శనివారం చోటు చేసుకుంది. ఎస్సై నవీన్ కుమార్ తెలిపిన వివరాల మేరకు జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండల కేంద్రానికి చెందిన లక్కం రాజశే ఖర్ 45 ఆర్థిక ఇబ్బందులతో జీవితం పై విరక్తి చెంది శుక్ర వారం రాత్రి ఇంట్లో ఎవరూ లేని సమయంలో లుంగీతో ఫ్యానుకు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్సై పేర్కొన్నారు. అతని భార్య మూడు రోజుల క్రితం తల్లి గారి ఇంటికి వెళ్ళింది. శనివారం ప్రొద్దున మృతుడు ఎంతకీ బయటకు రాకపోవడంతో మృతుని అన్న లక్కం శ్రీని వాస్ కు అనుమానం వచ్చి ఇంటికి వెళ్లి చూడగా లక్కం రాజశేఖర్ ఫ్యానుకు ఉరివేసు కొని ఆత్మహత్య చేసుకున్నా డని మృతుని అన్న లక్కం శ్రీనివాస్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.



# ఉస్మానియాలో ఎండి పీడియాట్రిక్ సీటు సాధించిన రైతు బిడ్డ

### అభినందించిన జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్

**ప్రజాపక్షం /జగిత్యాల రూరల్ :** జగిత్యాల అర్బన్ మండలం మోతే గ్రామానికి చెందిన రైతు పోచయ్య కూతురు గొల్ల కావ్య ఉస్మానియా మెడికల్ కాలేజీలో ఎండి పీడియాట్రిక్ సీటు సాధించి శనివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ మర్యాదపూర్వకంగా కలవగా గొల్ల కావ్యకు ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ శుభాకాంక్షలు తెలిపి అభినందించి భవి ష్యత్తులో మంచి వైద్యరాలుగా పేరు ప్రఖ్యాతలు సంపాదిం



చాలని ఎమ్మెల్యే సంజయ్ కుమార్ ఆకాంక్షించార్.ఈ కార్యక్రమంలో సర్పంచ్ మహేష్, మాజీ ఉప సర్పంచ్ వెంక టేష్, గ్రామ నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ లక్ష్మీ నరసింహస్వామి ఆలయంలో పూజలు నిర్వహించిన మాజీ మంత్రి

**ప్రజాపక్షం /జగిత్యాల రూరల్ :** జగిత్యాల రూరల్ మండలం చలిగల్ గ్రామంలో శ్రీ లక్ష్మి నరసింహస్వామి ఆలయంలో మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి శనివారం ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మండల, గ్రామ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఎమ్మెల్యేకు దుబ్బ రాజన్న ప్రసాదం అందజేత

**ప్రజాపక్షం / సారంగాపూర్ :** జగిత్యాల జిల్లా సారంగాపూర్ మండలం పెంబట్ల కోనాపూర్ గ్రామంలో శ్రీ దుబ్బ రాజేశ్వర స్వామి దేవస్థానం మహాశివరాత్రి జాతర ముగియడంతో శనివారం జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్‌ను గ్రామ సర్పంచ్ కొలపాక రాధ రాజు మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం శ్రీ దుబ్బ రాజేశ్వర స్వామి వారి ప్రసాదాన్ని అందజేశారు. కార్యక్రమంలో మాజీ ఎంపిపి కోల జమున శ్రీనివాస్, మాజీ సంగిల్ విండో చైర్మన్ గుర్నాథం మల్లారెడ్డి, మాజీ వైస్ ఎంపిపి సొల్లు సురేందర్ పాల్గొన్నారు.

# ఎరువుల వినియోగంపై రైతులకు అవగాహన

**ప్రజా పక్షం/ఇబ్రహీంపట్నం :** జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలం వర్షకొండ గ్రామములోని రైతు వేదికలో శనివారం ఎరు వుల వినియోగంపై రైతులకు వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో అవగా హన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా పంటల వారీగా సరైన ఎరువుల మోతాదులు, యూరియా అధిక విని యోగం వల్ల కలిగే నష్టాలు, సమతుల్య ఎన్పీకే వినియోగం ప్రాముఖ్యత, సూక్ష్మ పోషకాల అవసరం గురించి మండల వ్యవ సాయ శాఖ అధికారి ఆకు రాజకుమార్ రైతులకు వివరించారు. నానో యూరియా, నానో డీఏపీ వినియోగ విధానం,ఖర్చు తగ్గించే మార్గాలు, జీవ ఎరువులు జీవ పురుగుమందుల ప్రయోజనాలపై అవగాహన కల్పించారు.వరి కొయ్యలను కాల్చకుండా పొలంలో కలపడం ద్వారా నేల సారం మెరుగుపడుతుందని సూచించడంతో పాటు, వరిలో కనిపిస్తున్న మొగి పురుగు మరియు ఇతర తెగుళ్ల నియంత్రణ చర్యలను వ్యవసాయ శాఖ అధికారి రైతులకు వివరిం చారు. సర్పంచ్ పోన్ కంటి చిన్న వెంకట్, ఉపసర్పంచ్ తుమ్మల జయ, ఏఈఓ సాయికృప, సాగర్, వినోద్, రైతులు, పాల్గొన్నారు.

## ఎర్దండి గ్రామ శివారులో ఓ వ్యక్తి అనుమానాస్పద మృతి

### - హత్యకు కుటుంబ కలహాలే కారణమా ?

**ప్రజాపక్షం/ఇబ్రహీంపట్నం :** జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలంలోని ఎర్దండి గ్రామ శివారులో ఓ వ్యక్తి అనుమానాస్పద స్థితిలో మృతి చెందిన ఘటన కలకలం రేపింది.పోలీసుల తెలిపిన వివరాల ప్రకారం, ఎర్దండి గ్రామానికి సమీపంలోని బాశెట్టి గణేష్ వ్యవసాయ భూమిలో మృతుడు మల్లాపూర్ మండలం మొగిలిపేట గ్రామానికి చెందిన ఎర్రోళ్ల లింబాద్రి (51) అని పోలీసులు శని వారం తెలిపారు.గత కొన్నేళ్లుగా దంపతుల మధ్య విభేదాలతో మృతుడి భార్య ఏర్దండి తన తల్లిగారి ఇంట్లో పిల్లలతో నివసిస్తు న్నట్లు పోలీసులు తెలిపారు. మృతుడు లింబాద్రి శుక్రవారం రాత్రి తన భార్య పిల్లల దగ్గరికి రాగ ఈ క్రమంలో కుటుంబ కలహాల కారణంగా భార్య, పిల్లలే హత్య చేసినట్లు గా పోలీసులు అను మానం వ్యక్తం చేస్తున్నారు. ఈ మేరకు పంచాయతీ కార్యదర్శి పూదరి మనోజ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తు న్నట్లు ఎస్సై జి. నవీన్ కుమార్ పేర్కొన్నారు.ఘటన స్థలాన్ని మెట్పల్లి సిఐ వి. అనిల్ కుమార్ సందర్శించారు.

## తిమ్మాపూర్ తండాలో ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశాలు

**ప్రజా పక్షం /ఇబ్రహీంపట్నం :** జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలం తిమ్మాపూర్ తండాలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు శనివారం గృహప్రవేశ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు ముఖ్య అతిథిగా హాజరై లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కృష్ణారావు మాట్లాడుతూఇందిరమ్మ ఇండ్ల ద్వారా పేద కుటుంబాలు సొంత ఇంటి కలను సాకారం చేసుకుం టుండడం సంతోషకరమని ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసు కోవాలని సూచించారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గూడ శ్రీకాంత్ రెడ్డి,తిమ్మాపూర్ తండా గ్రామ శాఖ అధ్యక్షుడు మహి పాల్, సర్పంచులు నాగేష్, పురుషోత్తం, మాజీ సర్పంచ్ ఆనంద్, మాజీ ఎంపీటీసీ జలేష్, నాయకులు గడ్డం శంకర్ రెడ్డి, గంగారెడ్డి, రెబ్బటి రంజిత్, ఓడ్డే సోమేష్, గణేష్, పవన్, సాయన్న, రమేష్, బోరిగం మహేష్, లబ్ధిదారులు, పాల్గొన్నారు.

## నేడు మల్యాల ఉపకేంద్రం పరిధిలో విద్యుత్ సరఫరాకు అంతరాయం

**ప్రజా పక్షం/మల్యాల :** జగిత్యాల జిల్లా మల్యాల మండలం తక్క ల్లపల్లి అగ్రికల్చర్ ఫీడర్ పరిధి లో ఈ నెల 22 న ఆదివారం చెట్ల కొమ్మలు తొలగించనున్నందున విద్యుత్ సరఫరా ఉదయం 09.00 గంటల నుండి మధ్యాహ్నం 12:00 గంటల వరకు నిలిపి వేయబ డుతుందని మల్యాల విద్యుత్ ఏ ఈ దయానంద్ తెలిపారు.దీని వలన మల్యాల ఉపకేంద్రం పరిధిలో మల్యాల గ్రామ వ్యవసాయ బావులకు, వినియోగదారులకు విద్యుత్ సర పరాలో అంతరాయం ఏర్పడుతుందని వినియోగదారులు,రైతులు సహకరించగలరని ఆయన కోరారు.

## భట్టుపల్లి ఆస్పత్రిని తనిఖీ చేసిన ఎంఎల్ఎ




**ప్రజాపక్షం/కాగజ్‌నగర్ :** మండలంలోని భట్టుపల్లి గ్రామం బ్రాహ్మణ చేనులో గల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సిర్పూర్ శాసనసభ్యులు డాక్టర్ పాల్వాయి హరీష్ బాబు ఆకస్మికంగా తనిఖీ చేశారు. శనివారం ఆస్పత్రిని సందర్శించిన ఆయన అక్కడి పరిస్థితులపై మెడికల్ ఆఫీసర్ ను అడిగి తెలుసుకున్నారు. ఆయన మాట్లాడుతూ ఆస్పత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని సిబ్బందికి సూచించారు. ముఖ్యంగా అవుట్ పేషంట్ సేవలను మరింత విస్తరించాలని ఆదేశించారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ నాణ్యమైన చికిత్స అందించేలా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి తిరుపతి, కౌన్సిలర్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

## పైప్‌లైన్ లీకేజీతో తాగునీటి సరఫరాకు ఆటంకం

**ప్రజాపక్షం/మందమర్రి :** మందమర్రి మండలంలోని రామకృష్ణాపూర్, భాగ్యనగర్ కాలనీ, స్టేషన్ రోడ్, ఆర్‌కె 1, సుభాష్ నగర్ ప్రాంతాల్లో ప్రధాన పైప్‌లైన్ లీకేజీల కారణంగా గత 15 రోజులుగా తాగునీటి సరఫరా నిలిచిపోయింది. పైప్‌లైన్ తీవ్రంగా దెబ్బతినడంతో స్థానిక ప్రజలు దైనందిన అవసరాలకు నీరు అందక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ముఖ్యంగా మహిళలు, వృద్ధులు, చిన్నారులు తాగునీటి కోసం కష్టా లు ఎదుర్కొంటున్నారు. లీకేజీల మరమ్మత్తు పనులు యుద్ధప్రాతిపదికన కొనసాగుతున్నాయని అధికారులు తెలిపారు. మరో వా రం రోజుల్లో పైప్‌లైన్ పనులు పూర్తి చేసి నీ టి సరఫరాను పునరుద్ధరిస్తామని వెల్లడించారు. ప్రభావిత ప్రాంతాల్లో ట్యాంకర్ల ద్వారా తాగునీటిని సరఫరా చేస్తామని పేర్కొన్నారు. డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎం. సుమతి పర్యవేక్షిస్తున్నారు.

## ఓలలో రాజసింగ్ పర్యటన



**ప్రజాపక్షం/కుంటాల :** మండలంలోని ఓల గ్రామంలో ఆదివారం నిర్వహించే శ్రీశ్రీశ్రీ ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహావిష్కరణ కార్యక్రమానికి రానున్న గోషామహల్ ఎమ్మెల్యే రాజా సింగ్ పర్యటన ను విజయవంతం చేయాలని నిర్మల్ జిల్లా బిజెపి నాయకులు జి.వి.రమణ రావు పిలుపునిచ్చారు. శనివారం కుంటాలలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ..ఓల గ్రామంలో ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహావిష్కరణ, అనంతరం రాజాసింగ్ పాల్గొంటారని, ముథోల్ ఎమ్మెల్యే రామరావు పటేల్ హాజరు కానున్నారని తెలిపారు. హిందూ బంధువులంతా హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. బిజెపి అధ్యక్షుడు నవీన్, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, బిజెపి నాయకులు న్నారు.

# విద్యార్థులకు చట్టాలపై అవగాహన



**ప్రజాపక్షం/బోథ్ :** బోథ్ మండలం పట్నాపూర్ గ్రామంలోని ప్రభుత్వ ఆశ్రమ పాఠశాలలో శనివారం న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులకు చట్టాల గురించి అవగాహనా కార్యక్రమం నిర్వహించడం జరిగింది.సందర్భంగా జడ్జి సందీప్ మాట్లాడుతూ విద్యార్థులు చెడు వ్యాసనాలకు దూరంగా ఉండాలని,మోటార్ వెహికల్, డ్రగ్స్, బాల్యవివాహాలు, ఉచిత విద్య బాలకార్మిక నిర్మూలన చట్టాల గురించి విద్యర్థులకు తెలిపారు. బోథ్ సి.ఐ గురుస్వామి మాట్లాడుతూ డంక్ అండ్ డ్రైవ్,ఆన్లైన్ మొబైల్ మోసాల, గురించి ప్రజలు అప్రమత్తంగా ఉండాలని విద్యార్థులకు సూచించారు.అనంతరం పాఠశాల పరిసరాలను పరిశీలించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఏ.జి.పి పంద్రం శంకర్ న్యాయవాది,కుమ్మరి విజయ్ కుమార్,సర్పంచ్ పంద్రం సుగుణ,ప్రధానోపాధ్యాయులు శేఖర్ తోడషం,గోపాల్ లీగల్ సర్వీసెస్ స్రవంతి,సంగీత విద్యార్థులు పాల్గొన్నారు.

# కాగజ్ నగర్ అభివృద్ధికి సమన్వయంతో కృషి


మున్సిపల్ వైస్ చైర్మన్ డాక్టర్ కొత్తపల్లి అనిత

**ప్రజాపక్షం/కాగజ్ నగర్ :** పట్టణ అభివృద్ధికి అధికారులు, ప్రజా ప్రతినిధులు సమన్వయంతో పని చేయాలని మున్సిపల్ వైస్ చైర్మన్ డాక్టర్ కొత్తపల్లి అనిత పిలుపునిచ్చారు. శనివారం కాగజ్ నగర్ మున్సిపల్ కార్యాలయంలో నూతనంగా బాధ్యతలు స్వీకరించిన కమిషనర్ బి.తిరుపతిని ఆమె మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పట్టణంలో పారిశుద్ధ్యం, తాగునీటి సరఫరా, రహదారుల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించి ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని కోరారు. కమిషనర్ చేపడుతున్న అభివృద్ధి చర్యలను అభినందిస్తూ, ప్రజల సమస్యల పరిష్కారానికి తమ వంతు పూర్తి సహకారం అందిస్తామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కొత్తపల్లి శ్రీనివాస్ కమిషనర్‌కు శాలువా కప్పి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ కౌన్సిలర్లు విద్యావతి, స్వాతి, స్వప్న, భాగ్యలక్ష్మి, రాము, మహమ్మద్ వసీం, బాబురావు, మాణిక్యరావు పాల్గొన్నారు.

# పత్తి కొనుగోలు గడువు పొడిగించాలి



**ప్రజాపక్షం/సిర్పూర్‌టి :** సిర్పూర్ నియోజకవర్గంలో పత్తి కొనుగోలు గడువును మార్చి 15 వరకు పొడిగించాలని బిఆర్ఎస్ నాయకులు డిమాండ్ చేశారు. శనివారం సిర్పూర్ టి మండల తహసిల్దార్ రహీముద్దీన్‌కు మాజీ ఎంఎల్ఎ కోనేరు కోనప్ప ఆదేశాల మేరకు మాజీ సర్పంచ్ ఖిజర్ హుసేన్, మాజీ వార్డు సభ్యులు ఇఫ్ఫాత్ హుసేన్ వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ ఏడాది వర్షాలు ఆలస్యంగా కురవడం, కూలీల కొరత కారణంగా పత్తి కోతలు ఇంకా పూర్తి కాలేదని వివరించారు. ప్రస్తుత గడువు ముగిస్తే రైతులు తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం తక్షణమే స్పందించి కొనుగోలు గడువును పెంచాలని విజ్ఞప్తి చేశారు. దీనిపై తహసిల్దార్ స్పందిస్తూ ఈ విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మోహన్, కారం నాని, సాయి, జగదీష్ పిప్రే, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## అటవీ భూమి ఆక్రమణకు యత్నం: నిందితుడికి రిమాండ్



తిర్యాణి ఫారెస్ట్ రేంజ్ అధికారి శ్రీనివాస్

**ప్రజాపక్షం / తిర్యాణి :** రిజర్వ్ అటవీ భూమిని ఆక్రమించి సాగుకు ప్రయత్నించిన వ్యక్తికి కోర్టు 13 రోజుల రిమాండ్ విధించింది. కొమురం భీం జిల్లా తిర్యాణి మండలం మర్రిగూడ రిజర్వ్ అటవీ ప్రాంతంలో చెట్లను నరికి సాగు పనులు చేపట్టిన ఆత్రం గంగును అటవీ అధికారులు శనివారం అరెస్ట్ చేశారు. మొర్లిగూడ గ్రామ పంచాయతీ పరిధిలోని లోహ ఆవాసానికి చెందిన నిందితుడు అనుమతి లేకుండా అటవీ భూమిని ఆక్రమించగా, అప్రమత్తమైన సిబ్బంది అతడిని అదుపులోకి తీసుకున్నారు. అనంతరం నిందితుడిని ఆసిఫాబాద్ జుడిషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ కోర్టులో హాజరుపరచగా న్యాయమూర్తి రిమాండ్ విధించారు. ఈ సందర్భంగా రేంజ్ అధికారి శ్రీనివాస్ మాట్లాడుతూ అటవీ, వన్యప్రాణుల సంరక్షణ చట్టాలను ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. చట్టాన్ని అతిక్రమించే వారిపై నిఘా ఉంచి కోర్టు ముందు హాజరుపరుస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మొర్లిగూడ ఎఫ్ఎస్ఒ ఉజ్వల్ ప్రసాద్, ఎఫ్‌బిఒ అనిల్, అటవీ సిబ్బంది పాల్గొన్నారు.

# ముగిసిన వార్డ్ మెంబర్ల శిక్షణ తరగతులు



**ప్రజాపక్షం/దిలావర్‌పూర్ :** మండలంలో ఉప సర్పంచ్ వార్డు సభ్యుల శిక్షణ తరగతులు శనివారం పూర్తయ్యాయి. శిక్షణలో బాగంగా మొదటి బ్యాచ్ ఫిబ్రవరి 17 నుండి 21వ తేదీ వరకు నిర్వహించడం జరిగింది.నిష్ణాతులైన శిక్షణ పొందిన పంచాయితీ సెక్రటరీలతో శిక్షణ తరగతులు నిర్వహించడం జరిగిందని ఎంపివిఒ అరుణరాణి తెలిపారు. ప్రత్యేక శిక్షణ ఇవ్వడం ద్వారా ఎంతో మేలు చేకూరిదని, గ్రామ పరిపాలనా సౌలభ్యాల గురించి తెలియని ఎన్నో విషయాలు తెలుసుకున్నామని, గ్రామ పంచాయతీలో తమ విధిని సక్రమంగా నిర్వహిస్తామని వార్డు సభ్యులు ఆనందం వ్యక్తపరిచారు.ఐదురోజుల శిక్షణ పూర్తి చేసుకున్న వార్డు సభ్యులకు సర్టిఫికెట్లు అందించారు.ఈ కార్యక్రమంలో ఎంపిఒ గోవర్ధన్, ఉప సర్పంచ్ సుఖేష్, పంచాయతీ సెక్రటరీలు మహేంధర్, ప్రవళిక, సంధ్యారాణి, ఆకాశ్ నాయక్, స్వాతి, టీఓటీలు శ్రావణ్, సునిల్, కిరణ్, రాకేష్, వివిధ గ్రామపంచాయతీల వార్డు సభ్యులు పాల్గొన్నారు.

## దివ్యాంగ చిన్నారుల ప్రతిభ సమాజానికి స్ఫూర్తిదాయకం

మండల విద్యాధికారి రాథోడ్ రమేష్




**ప్రజాపక్షం/మందమర్రి :** దివ్యాంగ చిన్నారులు సాధిస్తున్న విజయాలు సమాజంలోని ప్రతి ఒక్కరికి స్ఫూర్తిదాయకమని మండల విద్యాశాఖ అధికారి రాథోడ్ రమేష్ పేర్కొన్నారు. హైదరాబాద్‌లోని దోమలగూడ ప్రభుత్వ శారీరక విద్యా కళాశాలలో ఈ నెల 17న నిర్వహించిన రాష్ట్ర స్థాయి క్రీడా పోటీల్లో మందమర్రి విద్యార్థులు విశేష ప్రతిభ కనబరిచి పతకాలు సాధించారు. ఈ సందర్భంగా మందమర్రి భవిత కేంద్రంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో విజేతలను ఆయన ఘనంగా సత్కరించారు. రాష్ట్ర స్థాయి పోటీల్లో ద్వితీయ బహుమతి సాధించిన వరన్ దేశ్ తో పాటు రన్నింగ్, క్యారమ్స్ తదితర క్రీడల్లో విజయం సాధించిన చిన్నారులకు మెడల్స్, ప్రశంసా పత్రాలు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ శారీరక పరిమితులను అధిగమిస్తూ జిల్లాకు పతకాలు తీసుకురావడం గర్వకారణమని కొనియాడారు. క్రీడలు దివ్యాంగ చిన్నారుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తాయని, ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఉమాదేవి, శ్రీనివాస్, రజిత, ఐఇఆర్‌పిలు సరిత, శంకర్ పాల్గొన్నారు.

## విప్ ధిక్కరించిన కౌన్సిలర్ స్నేహపై అనర్హత వేటు

**ప్రజాపక్షం/ఆసిఫాబాద్ :** ఆసిఫాబాద్ పురపాలక సంఘం చైర్పర్సన్, వైస్ చైర్పర్సన్ ఎన్నికల్లో పార్టీ విప్ ధిక్కరించి ఓటింగ్ చేసినందుకు 13వ వార్డు కౌన్సిలర్ గుండా స్నేహపై అనర్హత వేటు పడింది. ఈ మేరకు ఆమె కౌన్సిలర్ పదవిని రద్దు చేస్తూ సంబంధిత అధికారులు శనివారం నిర్ణయం తీసుకున్నారు. తెలంగాణ పురపాలక చట్టం 2019 ప్రకారం ఎన్నికల కోసం నియమించిన ప్రత్యేక అధికారి, ఆసిఫాబాద్ రెవిన్యూ డివిజనల్ అధికారి చర్యలు చేపట్టారు. పార్టీ ఆదేశాలను బేఖాతరు చేస్తూ ఓటింగ్ లో పాల్గొన్నందుకు గతంలోనే ఆమెకు షోకాజ్ నోటీసు జారీ చేయగా, దీనిపై ఆమె సమర్పించిన వివరణను అధికారులు నిశితంగా పరిశీలించి విప్ ధిక్కరణ వాస్తవమేనని నిర్ధారించారు. దీంతో చట్టపరమైన నిబంధనల మేరకు ఆమెను కౌన్సిలర్ పదవికి అనర్హురాలిగా ప్రకటిస్తూ 13వ వార్డు సభ్యత్వం నుంచి తొలగించారు.

## నమ్మకద్రోహానికి పాల్పడితే సహించేది లేదు


కౌన్సిలర్ పదవికి స్నేహ శ్యామ్ రాజీనామా చేయాలి

**ప్రజాపక్షం/రెబ్బెన :** ఆసిఫాబాద్ మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి నమ్మకద్రోహం చేసిన 13వ వార్డు కౌన్సిలర్ గుండా స్నేహ శ్యామ్ వెంటనే తన పదవికి రాజీనామా చేయాలని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కేసరి కిషన్ గౌడ్ డిమాండ్ చేశారు. శనివారం రెబ్బెన మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నమ్మి బీఫామ్ ఇచ్చి, గెలుపు కోసం నాయకులు శ్రమించి గెలిపిస్తే, బిఆర్ఎస్ కు మద్దతు తెలిపి చైర్మన్ పీఠం చేజారేలా చేయడం దారుణమని మండిపడ్డారు. జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడిగా ఉండి పార్టీకి ద్రోహం చేసిన శ్యామ్‌కు త్వరలోనే తగిన గుణపాఠం చెబుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్‌సి సెల్ జిల్లా అధ్యక్షుడు పస్తం పోషం, రాష్ట్ర నాయకులు అజ్మీర ఆత్మరామ్ నాయక్, మాజీ సర్పంచులు చెన్న సోమశేఖర్, వెంకటి, మహిళా నాయకులు రాజేశ్వరి, పద్మ, వార్డు సభ్యుడు రవి, నాయకులు ప్రభాకర్, గోపి, జనప్రసాద్, ఐఎన్‌టియుసి నాయకులు మహేష్‌రెడ్డి, సాయి భీమేష్ పాల్గొన్నారు.

## ప్రణాళికాబద్ధంగా పది పరీక్షలు నిర్వహించాలి




మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

**ప్రజాపక్షం మెదక్ :** జిల్లాలో జరిగే పదవ తరగతి పరీక్షలు పకడ్బందీ ప్రణాళికతో నిర్వహించాలని మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులకు సూచించారు. శనివారం కలెక్టరేట్ ఆడిటోరియంలో పదవ తరగతి పరీక్షలు నిర్వహించే చీఫ్ సూపర్డెంట్, డిపార్ట్మెంటల్ అధికారులకు శిక్షణ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. స్టోరేజ్ పాయింట్ నుండి పరీక్ష కేంద్రానికి ప్రశ్న పత్రాలు తీసుకుపోయే సమయంలో జాగ్రత్తలు వహించి పరీక్ష కేంద్రానికి చేరవేయాలని సూచించారు. పరీక్షల నిర్వహణ సమయంలో ప్రతి విద్యార్థిని తనిఖీ నిర్వహించిన అనంతరం పరీక్ష కేంద్రంలోనికి పంపించాలని తెలిపారు. ప్రతి పరీక్ష, పరీక్షకు సమయం ఎక్కువగా ఉన్నందున మరుసటి రోజు వచ్చే పరీక్షకు విద్యార్థులను పూర్తిస్థాయిలో సంసిద్ధం చేయాలని ఉపాధ్యాయులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ నగేష్, జిల్లా విద్యాశాఖ అధికారి కరుణావర్, జిల్లా సైన్స్ ఆఫీసర్ రాజిరెడ్డి, మండల విద్యాధికారి శంకర్ పాల్గొన్నారు.

## గ్రామాల అభివృద్ధిలో వార్డు సభ్యుల పాత్ర కీలకం




జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాస్

**ప్రజాపక్షం/కుంటాల :** నూతనంగా ఎన్నికైన వార్డు సభ్యులు గ్రామాభివృద్ధిలో కీలకం అని డీ.పీ.ఓ శ్రీనివాస్ అన్నారు. గత ఐదు రోజులుగా కుంటాల లో కొనసాగుతున్న వార్డు సభ్యుల శిక్షణ తరగతులు శనివారం ముగిశాయి. వార్డు సభ్యుల విధులు, భాద్యతలు, గ్రామాల అభివృద్ధి తదితర అంశాలపై అవగాహన కల్పించారు.సర్టిఫికెట్ లను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిడి వనజ, ఎంపిఒ అబ్దుల్ రహీం, ఎంపిఒ నవీన్, సిబ్బంది, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

## కల్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే



**ప్రజాపక్షం/లోకేశ్వరం :** మండల కేంద్రంలోని రైతు వేదికలో కళ్యాణ లక్ష్మి,షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ చేసిన శాసనసభ్యులు పవార్ రామారావు పటేల్, రూ, 65, 07, 540 విలువైన చెక్కులను 65 మంది లబ్ధిదారులకు అందజేశారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు పేద ప్రజలకు ఆర్థిక భరోసా కల్పిస్తున్నాయని ఈ సందర్భంగా ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో భోజన్న, ఆయా గ్రామాల నాయకులు పాల్గొన్నారు.

## వలస బాధితుల కోసమే ఎన్.ఆర్.ఐ పాలసీ

చైర్మన్ బి.ఎం వినోద్..

**ప్రజాపక్షం/సారంగాపూర్ :** విదేశాలకు వలస వెళ్లి కష్టాలు అనుభవిస్తున్నటువంటి బాధితులు వారి కుటుంబ సభ్యుల సంక్షేమం కోసమే ఈ ఎన్నారై పాలసీ రూపొందిచబడిందని చైర్మన్ బి.ఎం వినోద్ స్పష్టం చేశారు.శనివారం మండల కేంద్రంలోని రైతు వేదికలో ఈ పాలసీ రూపకల్పనకు ప్రజాభిప్రాయ సేకరణకై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధి వెతుక్కుంటూ విదేశాలకు వలస వెళ్లి అక్కడి కంపెనీల ద్వారా జీతభత్యాలు అందగా చితికిల పడ్డ కుటుంబాలు ఎన్నో అటువంటి బాధితులకు అండగా,ఉపాధి కల్పనే లక్ష్యంగా రూపొందించింది ఈ ఎన్ఆర్ఐ పాలసీ అని పేర్కొన్నారు.




ముందుగా మండలంలోని వలస బాధితుల నుండి, వారి కుటుంబ సభ్యుల నుండి వారు అనుభవించిన బాధలు, కష్ట నష్టాల గురించి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో వైస్‌చైర్మన్ మంద భీమ్‌రెడ్డి, స్వదేశీ పరికిపండ్ల, నరేష్ రెడ్డి, శ్రీనివాసరావు, తహసిల్దార్ సంధ్యారాణి, ఎంపీడీవో లక్ష్మీ కాంత్, సర్పంచ్ భూమన్న, అధికారులు, వలస బాధితరులు పాల్గొన్నారు.

## సామ్రాజ్యవాద విధానాలపై పోరాడాలి



సిపిఎం రాష్ట్ర నాయకులు ఉడుత రవీందర్ పిలుపు

**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ :** అమెరికా అనుసరిస్తున్న సామ్రాజ్యవాద విధానాలు ప్రపంచ శాంతికి,అభివృద్ధి చెందుతున్న దేశాల ఆర్థిక స్వయంప్రతిపత్తికి పెను సవాలుగా మారాయని సిపిఎం రాష్ట్ర నాయకులు ఉడుత రవీందర్ ఆందోళన వ్యక్తం చేశారు. శనివారం నిర్మల్ జిల్లా కేంద్రంలో రెడ్ బుక్ డే సందర్భంగా సిపిఎం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రత్యేక అధ్యయన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా బరితెగించిన అమెరికా సామ్రాజ్యవాదం అనే పుస్తకాన్ని జిల్లా నాయకులతో కలిసి ఆయన పఠించారు.ఈ క్రమంలో రవీందర్ మాట్లాడుతూ ఫిబ్రవరి 21న జరుపుకునే రెడ్ బుక్ డే ప్రాధాన్యతను కార్యకర్తలకు వివరించారు.అమెరికా తన ఆధిపత్యం కోసం అనుసరిస్తున్న ఆర్థిక,రాజకీయ పరిణామాలు పేద దేశాలపై ఎలాంటి ప్రభావం చూపుతున్నాయో ఆయన సోదాహరణంగా విశ్లేషించారు.సామ్రాజ్యవాద శక్తులను ప్రతిఘటించడంలో ప్రజాస్వామ్య ఉద్యమాలు,వామపక్ష భావజాలం కీలక పాత్ర పోషిస్తాయని ఆయన స్పష్టం చేశారు.సమకాలీన సామాజిక పరిస్థితులపై సరైన అవగాహన పెంపొందించుకోవడానికి మార్క్సిస్టు సాహిత్య అధ్యయనం ఎంతగానో తోడ్పడుతుందని ఈ సందర్భంగా చర్చించారు.పుస్తక పఠనం ద్వారానే కార్యకర్తలు సిద్ధాంతపరమైన స్పష్టతను పొందగలరని,ప్రజా సమస్యలపై పోరాటాలను ఉధృతం చేయగలరని ఆయన వివరించారు.ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి గౌతమ్ కృష్ణ తో పాటు జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు దుర్గం నూతన్ కుమార్,బానోతు సుజాత పాల్గొన్నారు.

## గల్ఫ్ వలస కార్మికుల సంక్షేమానికి చర్యలు

ఎన్ఆర్ఐ అడ్వైజరీ కమిటీ చైర్మన్ బి.ఎం వినోద్ కుమార్

**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ :** గల్ఫ్ వలస కార్మికుల సంక్షేమానికి చర్యలు తీసుకుంటున్నట్లు ఎన్ఆర్ఐ అడ్వైజరీ కమిటీ చైర్మన్ బి.ఎం.వినోద్ కుమార్ తెలిపారు. శనివారం సాయంత్రం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో ఎన్ఆర్ఐ అడ్వైజరీ కమిటీ, గల్ఫ్ ఎన్ఆర్ఐ పాలసీ రూపకల్పనకు సంబంధించి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో భాగంగా ఎన్ఆర్ఐ అడ్వైజరీ కమిటీ చైర్మన్ వినోద్ కుమార్ మాట్లాడుతూ. రాష్ట్ర నుంచి వివిధ గల్ఫ్ దేశాలకు వలస వెళ్తున్న కార్మికుల సంక్షేమం కొరకు ప్రభుత్వం సమగ్ర ఎన్ఆర్ఐ పాలసీని రూపొందించేందుకు కృషి చేస్తుందని అన్నారు. గల్ఫ్ దేశాలకు వలస వెళ్తున్న కార్మికులకు ఏ విధమైన పాలసీలు రూపొందించాలన్న విషయంపై క్షేత్రస్థాయిలో సమగ్రంగా తెలుసుకునేందుకు గల్ఫ్ వలస కార్మికులు, వారి కుటుంబాలతో వివరాలు తెలుసుకునేందుకు ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు వివరించారు.జిల్లా నుంచి గల్ఫ్ దేశాలకు వలసలు అధికంగా ఉన్నాయని,గల్ఫ్ దేశాలకు వెళ్లే కార్మికులకు ఆయా దేశాల చట్టాలు,కార్మిక చట్టాలపై అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని అన్నారు.లైసెన్సులు కలిగిన ఏజెన్సీల




ద్వారానే కార్మికులు విదేశాలకు వెళ్లేలా చొరవ తీసుకోవాలని పేర్కొన్నారు.గల్ఫ్ దేశాలలో సమస్యల్లో చిక్కుకున్న కార్మికులకు సహాయ సహకారాలు అందించాల్సిన బాధ్యత అధికారులపై ఉందని అన్నారు. జిల్లాలో వినూత్నంగా గల్ఫ్ కార్మికుల కొరకు ప్రత్యేక హెల్ప్ లైన్ ఏర్పాటు చేయడం ఎంతో అభినందనీయమని అన్నారు. వివిధ గల్ఫ్ దేశాలలో చిక్కుకున్న పలువురు కార్మికులను కలెక్టర్ చొరవతో సురక్షితంగా స్వదేశానికి రప్పించగలిగినట్లు వివరించారు..ఎన్ఆర్ఐ అడ్వైజరి కమిటీ బృందాన్ని,అధికారులని పలువురు శాలువాలతో సన్మానించారు. ఈ సమావేశంలో ఎన్ఆర్ఐ అడ్వైజరీ కమిటీ వైస్ చైర్మన్ మంద భీమ్‌రెడ్డి,సభ్యులు చెన్నమనేని శ్రీనివావసరావు, సింగిరెడ్డి నరేష్ రెడ్డి,స్వదేశ్ పరికిపండ్ల,ఏఎస్పీ ఉపేంద్ర రెడ్డి,వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కార్యాలయ తరలింపునకు కసరత్తు

**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ :** నిర్మల్ మున్సిపల్ కార్యాలయాన్ని నూతన భవనంలోకి తరలించేందుకు అధికారులు, ప్రజాప్రతినిధులు ముమ్మర ఏర్పాట్లు చేస్తున్నారు. మున్సిపల్ కార్యాలయ వెనుక భాగంలో ఉన్న భవనాన్ని మున్సిపల వైస్ చైర్మన్ అప్పాల గణేష్ చక్రవర్తి,మున్సిపల్ కమిషనర్ జగదీశ్వర్ గౌడ్, డీఈ హరిభువన్ శనివారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు.ప్రస్తుతం మున్సిపల్ కార్యాలయం నిర్వహిస్తున్న పాత భవనం శిథిలావస్థకు చేరడంతో, వర్షాకాలంలో భవనం కారడం,పెచ్చులు ఊడిపడుతుండటంతో సిబ్బందికి, ప్రజలకు ఇబ్బందులు కలగకుండా ఉండాలని కార్యాలయాన్ని కొత్త భవనంలోకి మార్చాలని నిర్ణయించారు. ఈ సందర్భంగా నూతన భవనంలోని గదులు,వసతులను పరిశీలించిన అధికారులు, అక్కడ చేపట్టాల్సిన అవసరమైన మరమ్మతులు, చేయాల్సిన మార్పులపై సమీక్షించారు. పాలనా సౌలభ్యానికి అనుగుణంగా వివిధ విభాగాల ఏర్పాటుపై చర్చించి,త్వరితగతిన పనులు పూర్తి చేసి కార్యాలయాన్ని తరలించాలని అధికారులకు సూచించారు. అంతేకాకుండా, నూతన భవనంలో ప్రజలకు అవసరమైన కనీస వసతులు,పార్కింగ్ సౌకర్యం,తాగునీటి సదుపాయం ఉండేలా తగిన చర్యలు తీసుకోవాలని వైస్ చైర్మన్ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు.భవనం లోపల,బయట అవసరమైన రంగులు వేయించి,విద్యుత్ వైరింగ్ ను సరిచేయించి వీలైనంత త్వరగా కార్యాలయాన్ని అందుబాటులోకి తీసుకురావాలని నిర్ణయించారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ గోపు గోపి, మున్సిపల్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## హిందూ మహాసభ సమ్మేళనాన్ని విజయవంతం చేయండి



**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ :** వీరశైవ లింగాయత్ సంఘం ఆధ్వర్యంలో ఈనెల 26న ముధోల్ మండల కేంద్రంలో మహాసభ సంతు సమ్మేళనం(హిందూ జూడో మహాసభ) విజయవంతం చేయాలని జిల్లా గౌరవ అధ్యక్షుడు గంగాధర్ పటేల్ అధ్యక్షుడు శంకర్ పటేల్ అన్నారు. నిర్మల్ పట్టణంలో వీరశైవ లింగాయత్ సంఘ భవనంలో జిల్లా కమిటీ సమావేశం నిర్వహించారు. హిందూ ధర్మ పరిరక్షణ, లింగ ధర్మం ప్రచారం.మహాత్మ బసవేశ్వర ఆశయాల,సమాజంలో శాంతి స్థాపన కొరకు ఈ సమ్మేళనాన్ని నిర్వహిస్తున్నామన్నారు. ముధోల్ మండల కేంద్రంలోని బసవ గార్డెన్‌లో నిర్వహించి ఈ సమ్మేళనానికి దేశంలోని వివిధ ప్రాంతాలకు చెందిన సాధువు సొంతం మహారాజులు మహాఋషులు హాజరవుతురన్నారు. ఈ కార్యక్రమానికి పెద్దఎత్తున వీరశైవ లింగాయత్ బంధువులు ప్రజలు హాజరు కావాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు గంగాధర్ పటేల్, జిల్లా బాధ్యులు సాగ్రామా పటేల్,మాధవ్‌పటేల్, సాయి పటేల్, దత్తు పటేల్, రామేశ్వర్ పటేల్, చంద్రకళ సర్పప్ప పాల్గొన్నారు.

## మున్సిపల్ చైర్మన్‌ను సన్మానించిన మున్నూరుకావు సంఘ సభ్యులు



**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ :** నూతనంగా ఎన్నికైన నిర్మల్ మున్సిపల్ చైర్మన్ అప్పాల కావ్య, గణేశ్ చక్రవర్తిని శనివారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో బెస్తవార్ పెట్ మున్నూరుకావు సంఘ సభ్యు లు మర్యాద పూర్వకంగా కలిసి శాలువా పులమాలతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా బెస్తవార్‌పెట్ లో నెలకొన్న సమస్యలను ఆయన దృష్టికి తీసుకువచ్చారు.కాలనిలో వీధి లైట్లు,మురికి కాలువలు, సిసి రోడ్లు నిర్మాణం చేపట్టాలని విన్నవించారు.అనంతరం 25 వార్డ్ కౌన్సిలర ఒడిసెల అర్జున్‌లను శాలువా మెమొంటోలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు తోట రమేష్, ప్రధాన కార్యదర్శి గుమ్ముల అశోక్, కోశాధికారి తోటరవి, తోట రమేష్, ఆకుల అశోక్, బోడ శ్రీనివాస్, రాజలింగం, బండారి రాజేశ్వర్, స్వామి, నర్సయ్య, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

## వేములవాడ మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజుకు శాలువాతో సన్మానం



**ప్రజాపక్షం/ వేములవాడ టౌన్:** వేములవాడ మున్సిపల్ చైర్మన్‌గానూతనంగా బాధ్యతలు స్వీకరించిన పుల్కం రాజుకి శుభాకాంక్షలు తెలుపుతూ వారిని శాలువాతో సత్కరించి, కేక్ కటింగ్ చేయించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు రాహిల్, ముస్లిం టౌన్ కమిటీ పట్టణ ప్రధాన కార్యదర్శి షాహిద్ పాషా, రాష్ట్ర రజక సంఘం కన్వీనర్ మైలారం రాము మరియు తాజ్ తదితరులు పాల్గొన్నారు.

## క్యాలెండర్ల ఆవిష్కరణ



**ప్రజాపక్షం/కమ్మర్‌పల్లి :** మండల కేంద్రం లోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శని వారం గెజిటెడ్ లెక్చరర్స్ అసోసియేషన్స్ తెలంగాణ నిజామాబాద్ జిల్లా క్యాలెండర్లను అధ్యాపకులు మధుకుమార్, వైష్ణవి ఆధ్వ ర్యంలో ఆవిష్కరించి మాట్లాడారు. 2026 వాల్ క్యాలండర్‌ను ఆవిష్కరించామన్నారు. కార్యక్రమంలో అధ్యాపకులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు పరీక్ష ప్యాడ్ల పంపిణీ



**ప్రజాపక్షం/కమ్మర్‌పల్లి :** మండలంలోని బషీరాబాద్ పాఠశాలలో శనివారం బాసర వాస్తవ్యులు సాయినాథ్ ఆధ్వర్యంలో 50 మంది విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు, పెన్నులు అందజేసి మాట్లాడారు. గత 8 సంవత్సరా లుగా స్కూల్ విద్యార్థులకు ప్యాడ్లు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్, ఉపసర్పంచ్, గ్రామపంచాయతీ కార్యదర్శి, హెడ్మాస్టర్ నాగుల శ్రీనివాస్, సుంకెట రాజు, గోవర్ధన్ విద్యార్థుల తల్లిదం డ్రులు పాల్గొన్నారు.

## అన్నిసబ్జెక్టులు చదవాలి..రాయాలి..

ఇంచార్జీ కలెక్టర్ గరిమా అగ్రవాల్



**ప్రజాపక్షం/ఎల్లారెడ్డిపేట :** పదోతరగతి విద్యార్థులు అన్నిసబ్జెక్టులు చదవాలి. రాయా లని రాజన్నసిరిసిల్లా జిల్లా కలెక్టర్ గరిమా అగ్రవాల్ విద్యార్థులకు సూచించారు. ఎల్లారె డ్డిపేట మండలంలోని అల్మాస్‌పూర్ గ్రామం కస్తుర్బాగాంధీ విద్యాలయంలో శనివారం ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. ఉపా ధ్యాయులు, సిబ్బంది హాజరు రిజిస్టర్లు పరిశీ లించారు. కిచెన్, వంటగది, స్టోర్‌రూం భోజ నానికి వినియోగించే ఆహారపదార్థాల నాణ్యత తనిఖీ చేశారు. ఇంచార్జి కలెక్టర్ గరి మఅగ్రవాల్ మాట్లాడుతూ ప్రతివిద్యార్థిజీవి తంలో పదవతరగతి కీలకమన్నారు. విద్యా ర్థులు ప్రణాళిక రూపొందించుకుని ప్రతి సబ్జె క్టుకు గత ప్రశ్నపత్రాలు సాధన చేయాలని సూచించారు. పదోతరగతి మార్కులే ఉన్నత విద్యాభ్యాసంలో కీలకంగా మారుతాయని చెప్పారు. ఇప్పటి అంశాలే రానున్న తరగ తుల్లో మరింత విస్తృతంగా ఉంటాయన్నారు. మంచిగా చదివి ఉన్నతస్థానంలో స్థిరపడాలని ఆకాంక్షించారు. కెరీర్‌లో స్థిరపడిన తర్వాతే మిగతా విశయాలు ఆలోచించాలని సూచ నలు చేశారు.

## గ్రామ సభలో సమస్యలపై గళమెత్తిన గ్రామస్తులు



**ప్రజాపక్షం/ఎడపల్లి :** ఎడపల్లి మండలంలోని జాన్కంపేట్ గ్రామంలో శనివారం నిర్వహించిన గ్రామ సభ సమస్య లపై ప్రశ్నలతో కొనసాగింది. నూతనంగా ఏర్పడిన పాలక వర్గం ఆధ్వర్యంలో సర్పంచ్ సుంచనకోట అనురాధ కిషన్ గౌడ్ అధ్యక్షతన ఈ సభను ఏర్పాటు చేశారు. గ్రామంలో నెలకొన్న పలు సమస్యలపై గ్రామస్తులు ఈ సందర్భంగా గళమెత్తారు. గ్రామ సభ ప్రారంభం కాగానే గ్రామ కార్యదర్శి ఆదాయ, వ్యయాలపై నివేదిక చదివి విన్పిం చారు. గ్రామంలోని పెండింగ్ సమస్యలపై వార్డు సభ్యులు, స్థానికులు కార్యదర్శి సందీప్‌ను నిలదీశారు. ఈ సభలో డ్రైనేజీ, రోడ్లు, జిపి కార్మికుల నియామకం, అక్రమ వెంచర్లు, రోడ్ల కబ్జా, నీటి సమస్య, కుక్కలు, కోతుల బెడద వంటి అంశాలు చర్చకు వచ్చాయి. వీటిని పరిష్కరించేం దుకు గ్రామ కార్యదర్శి సందీప్ గ్రామ సభలో తీర్మానం చేశారు. ఇదిలా ఉండగా గ్రామ ఉప సర్పంచ్ నీలం కృష్ణతో పాటు వార్డు సభ్యులో కొంతమంది ఈ గ్రామ సభకు హాజరు కాకపోవడం విశేషం. ఈ కార్యక్రమంలో అధికా రులు, వార్డు సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## బాల్య వివాహాలు చట్టరీత్యా నేరం



**ప్రజాపక్షం/బోధన్ :** బాల్య వివాహాలు చేయడం చట్ట రీత్యా నేరమని డిస్ట్రిక్ట్ మిషన్ కో ఆర్డినేటర్ స్వప్న అన్నారు. శనివారం నిజామాబాద్ జిల్లా సాలూరా మండల స్థాయి గ్రామ పంచాయతీ కార్యదర్శులకు బాల్య వివాహాల నిరో ధక చట్టం 2006పై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ మేరకు స్వప్న మాట్లాడుతూ.. మహిళా శిశు దివ్యాం గుల, వయోవృద్ధుల శాఖ ఐసిపిఎస్, ఐసిడిఎస్ సాలూరా ఆధ్వర్యంలో కార్యదర్శులకు బాల్య వివాహాల నిరోధక చట్టంపై శిక్షణ నిర్వహించామన్నారు. బాల్య వివాహాలు చేయడం, ప్రోత్సహించడం చట్టరీత్య నేరమని అన్నారు. మహిళా చట్టాలు, ఆపద సమయంలో ఎవరిని సంప్రదిం చాలని హెల్ప్‌లైన్ నంబర్ గురించి తదితర అంశాలపై వివ రించామన్నారు. ఈ కార్యక్రమంలో చైల్డ్ హెల్ప్‌లైన్ సూపర్ వైజర్ బాబు, ఎంపిడిఒ, ఐసిడిఎస్ సూపర్ వైజర్ గంగామణి, పంచాయతీ కార్యదర్శులు, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచండి

సర్పంచ్ నరేష్



**ప్రజాపక్షం/మోర్తాడ్ :** నిజామాబాద్ జిల్లా మోర్తాడ్ మండలంలోని తిమ్మాపూర్ గ్రామంలో శనివారం పరిస రాల పరిశుభ్రత దృష్ట్యా గ్రామంలోని మురికి నీటి కాలు వల చుట్టు, అలాగే గ్రామంలోని పరిసరా ప్రాంతాలలో సర్పంచ్ పుప్పాల నరేష్ అధ్యక్షతన బ్లీచినేషన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ మేరకు సర్పంచ్ నరేష్ మాట్లాడారు. గ్రామ ప్రజలు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాల న్నారు. చెత్తను చెత్త వాహనంలో వేయాలన్నారు. మురికి కాలువలలో నీరు నిల్వ ఉంటే ఈగలు, దోమలు ఉత్పత్తి అవుతున్నారు. గ్రామంలో పారిశుద్ధ్యం లోపం లేకుండా తాము చర్యలు తీసుకుంటామని, ప్రజలు సైతం తమ ఇండ్ల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచిం చారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి మహి పల్, ఉప సర్పంచ్ సదానందం గౌడ్, పంచాయతీ సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఆడుకుంటూ కాల్వలో పడి బాలుడి మృతి



**ప్రజాపక్షం/ఎడపల్లి :** ఎడపల్లి మండలం జాన్కంపేట్ గ్రామంలో విషాదం చోటుచేసుకుంది. ఆడుకుంటూ ప్రమాదవశాత్తు కాలువలో పడి నాలుగేళ్ల బాలుడు మృతి చెందాడు. గ్రామ సమీపంలోని నిజాం సాగర్ కెనాల్ వద్ద హాఫీజ్ అనే బాలుడు తన మిత్రులతో కలిసి ఆడుకుంటు న్నాడు. ఈ క్రమంలో ఆకస్మాత్తుగా కాలువలో పడిపో యాడు. గమనించిన స్థానికులు వెంటనే స్పందించి గాలింపు చర్యలు చేపట్టారు. అయితే, నీటి ఉధృతి ఎక్కు వగా ఉండటంతో బాలుడు ప్రవాహంలో కొట్టుకుపో యాడు. తరువాత గ్రామ శివారులో బాలుడి మృతదేహం నీటిపై తేలుతూ కనిపించింది. స్థానికులు మృతదేహాన్ని వెలికితీసి, పోస్టుమార్టం నిమిత్తం బోధన్ ప్రభుత్వ ఆస్ప త్రికి తరలించారు. అప్పటి వరకు కళ్లముందే ఆడుకున్న చిన్నారి ప్రాణాలు కోల్పోవడంతో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. బాలుని కుటుంబీకుల రోధ నలు మిన్నంటాయి. ఎడపల్లి పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## కొలువుదీరిన మున్సిపల్ నూతన పాలకవర్గం

**ప్రజా పక్షం/ వేములవాడ :** వేములవాడ మున్సిపల్ నూతన చైర్మన్‌గా పుల్కం రాజు, వైస్ చైర్మన్‌గా నరాల శేఖర్ బాధ్యతలను స్వీకరించారు. ముఖ్యఅతిథిగా రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ హాజర య్యారు. నూతనంగా బాధ్యతలు చేపట్టిన చైర్మన్, వైస్ చైర్మన్‌లకు విప్ ఆది శ్రీనివాస్ ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలియజేస్తూ శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ, వేములవాడ పట్టణాన్ని అన్ని రంగాల్లో ఆదర్శవంతంగా తీర్చిదిద్దాల్సిన బాధ్యత నూతన పాలకవర్గంపై ఉందని అన్నారు. ప్రజలు ఎన్నో ఆశలతో మనకు అధికారాన్ని కట్టబెట్టారని, వారి నమ్మ కాన్ని వమ్ము చేయకుండా పారదర్శకమైన, అవినీతి రహిత పాలనను అందించాలని ఆయన సూచించారు. చైర్మన్ పుల్కం రాజు, వైస్ చైర్మన్ నరాల శేఖర్ మాట్లాడుతూ. తమపై నమ్మకం ఉంచి ఈ బాధ్యతను అప్పగించిన పార్టీ అధిష్టానానికి, తమను గెలిపించిన వేములవాడ ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. వేములవాడను రాష్ట్రంలోనే అత్యు త్తమ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయ కులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

## వెనుకబడ్డ విద్యార్థులపై శ్రద్ధ పెట్టాలి

సబ్ కలెక్టర్ వికాస్ మహతో



**ప్రజాపక్షం/బోధన్ :** చదువులో వెనుకబడ్డ విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో అన్నారు. శని వారం బోధన్ మండలం చెక్కి క్యాంప్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశా లను సబ్ కలెక్టర్ వికాస్ మహతో పరిశీలించారు. ఈ మేరకు విద్యార్థుల స్కిల్స్‌ను ఆయన పరిశీలించి ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు. చదువులో వెనుకబడ్డ విద్యార్థులపై శ్రద్ధ పెట్టి, వారిని ఇంప్రూవ్ చేయాలని సూచించారు. ఆయన వెంట స్థానిక అధికారులు, ఉపాధ్యాయులు ఉన్నారు.

## స్పోర్ట్స్ యూనిఫామ్ పంపిణీ



**ప్రజాపక్షం/బోధన్ :** బోధన్ పట్టణంలోని నాల్గవ వార్డు నర్సా పూర్ గ్రామంలోని ప్రాథమిక పాఠశాల గ్రామ వాసి వార్డ్ కౌన్సి లర్ సమీనా మన్నన్ పాఠశాలలోని విద్యార్థులకు స్పోర్ట్స్ యూని ఫామ్‌కు రూ. 20వేలను విరాళంగా అందచేశారు. ఈ యూనిఫా మ్‌లను కౌన్సిలర్ తన చేతుల మీదుగా శనివారం విద్యార్థులకు అందచేశారు. ఈ మేరకు ఎంఇఒ శాలువాతో ఘనంగా సన్మా నించి కౌన్సిలర్‌ను అభినందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు పత్తి అశోక్, రమావత్ మధు, ఉస్మాన్, జాదవ్ ప్రవీణ్ నాయక్, షేక్ మహబూబ్ బండి సలీం, సాయికృష్ణ, పాఠశాల హెచ్‌ఎం గంగాధర్, అంగన్‌వాడీ టీచర్ విజయ, స్కూల్ చైర్మన్ ఎడ్ల విజయ, గ్రామస్తులు పాల్గొన్నారు.

## చైర్‌పర్సన్ దంపతులకు సన్మానం



**ప్రజాపక్షం/బోధన్ :** బోధన్ పట్టణంలో తూము పద్మశరత్ రెడ్డి రెండవ సారి మున్సిపల్ చైర్ పర్సన్‌గా ఎన్నికైన శుభ సందర్భంగా శనివారం బోధన్ ప్రెస్ క్లబ్ ప్రింట్ మీడియా అధ్యక్షుడి ఆధ్వ ర్యంలో చైర్ పర్సన్ దంపతులను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జర్నలిస్టులు చైర్ పర్సన్ తూము పద్మశరత్ రెడ్డి కి పుష్పగుచ్ఛ మిచ్చి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రింట్ మీడియా అధ్యక్షులు కారం స్వామి, గౌరవ అధ్యక్షులు బలరాం రాజు, రవి, ఉపాధ్యక్షులు రాజేష్, కార్యదర్శి కృష్ణ, సాయిలు, వినాయక్ రాజు, లక్ష్మణ్, అశోక్, రమేష్, రాజశేఖర్, సమీర్, జగన్, శివ, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## బోనాలకు కడవలు సిద్ధం



**ప్రజాపక్షం/నందిపేట్ :** నందిపేట్ మండలం అయిలాపూర్ గ్రామంలో నేడు మహాలక్ష్మి అమ్మవారి బోనాలు తీస్తారు. ఇందు కోసం పద్మశాలి సంఘంవారు బోనాల కడవలు సిద్ధం చేశారు. స్థానిక సంఘం నుంచి కడవలు మహాలక్ష్మి ఆలయం వరకు ర్యాలీగా తీస్తారు.